
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
సోమవారం 5, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 190 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily




# వదిలిపెట్టం..

## ప్రజాభీష్టమే నెరవేరుతుంది
## దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: అక్షిత ప్రతినిధి :

**భారత్‌పై దాడికి తెగించిన వారికి గట్టి సమాధానం ఇచ్చే బాధ్యత దేశ రక్షణ శాఖ మంత్రిగా తనకు ందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈనెల 22న తేదీన జమ్మూకశ్మీర్‌లో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అత్యంక కిరాతకంగా మట్టుబెట్టిన నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి తాజా వ్యాఖ్యలు చేశారు.**

ఆదివారంనాడిక్కడ జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందనేనని, మోదీ నాయకత్వంలో ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుందని పరోక్షంగా పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతిచర్యలను ప్రస్తావిస్తూ అన్నారు. "ఒక దేశంగా మన సాహస జవాన్లు ఇండియాను భౌతికంగా కాపాడుతుండే, మన రుషులు, జ్ఞానులు ఆధ్యాత్మిక రూపంలో భారత్‌ను పరిరక్షిస్తున్నాను. ఒకవైపు మన వీర సైనికులు రణభూమిలో పోరాడుతుండే, మన రుషులు జీవన్‌భూమిపై పోరు సాగిస్తున్నారు. రక్షణ శాఖ మంత్రిగా దేశ సరిహద్దులతో పాటు మన సైనికులను కాపాడుకునే బాధ్యత నామీద ఉంది. దేశంపై దాడికి తెగించిన వారికి గట్టి బదులివ్వడం నా బాధ్యత" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారతదేశం శక్తి సాయుధ బలగాలతో పాటు దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతతో ముడి పడి ఉందని చెప్పారు.

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట :అక్షిత ప్రతినిధి :

**వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వంలో పెద్దపీట వేయబోతున్నామని అన్నారు. ఇవాళ(ఆదివారం) కోదాడ పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... దేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణనను తెలంగాణ పూర్తి చేసిందని అన్నారు.**

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో చేసిన బీసీ కులగణనను కేంద్రం అవలంబిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీసీ చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే, జనాభాకు అనుగుణంగా బీసీలకు న్యాయం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.అలాగే కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెడ్లకుంట, శాంతినగర్, పాలేరు-మోతె ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులపై సమీక్షించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని ఎన్‌ఎస్పీ కాల్వలపై కూడా అధికారులతో మాట్లాడారు. అధికారుల పని తీరుపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



# తుపాకులు వీడి..పోలీసులకు లొంగిపోండి..

## బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

వివరాలు 2లో..

# రామప్పకు అందాల తారలు



ములుగు: అక్షిత ప్రతినిధి :

మిస్ వరల్డ్ పోటీలకు అందాల తారలు రామప్పకు రాబోతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఇక్కడ మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని అన్నారు. నిధులు ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ప్రభాకర్, తాను అసెంబ్లీలో ఒకే బెంచ్‌లో కూర్చొంటామని అన్నారు. ఇవాళ(ఆదివారం)ములుగు జిల్లాలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గట్టమ్మ ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హరీష్‌రావు



సంగారెడ్డి అక్షిత ప్రతినిధి :

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరోసారి మానవ త్వం చాటుకున్నారు. సదా శివపేట మండలం పెద్దా పూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడటంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. అక్కడ ఉన్న పరిసరాలు భయాం కరంగా మారాయి. ప్రమాదం జరగడంతో క్షతగాత్రు లు అర్తనాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు ఈ ప్రమాదాన్ని చూసి ఆగిపోయారు. ఒక్క క్షణం ఆగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తన పక్కన ఉన్న సిబ్బందిని, స్థానికులను అప్రమత్తం చేశారు. అప్పటికే గాయపడ్డవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి హరీష్‌రావు తరలించారు.

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటి

## ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. శనివారం నాడు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే. అలాగే ఉగ్రదాడి నేపథ్యంలోనే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఇక శుక్రవారం నాడు యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.





# 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ కవిత అనిల్ దంపతులు ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.





# యుద్ధం వచ్చి విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఎలా?...

ముందుగానే ప్రాక్టీస్ చేస్తున్న పాక్
పంజాబ్ ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్‌లో నేడు బ్లాకౌట్ మాక్ డ్రిల్
పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో యుద్ధ సన్నద్ధత పరీక్ష
కంటోన్మెంట్ బోర్డు అభ్యర్థన మేరకు అధికారుల చర్యలు
భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు ముందస్తు సమాచారం

2లో పేజీ

## అమలు చేయకుంటే సమ్మె తప్పదు



**మిర్యాలగూడ, మే 4 అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేకుంటే సమ్మెకు సిద్ధమని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో గేట్ వద్ద సమ్మె పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తాం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలు ఇప్పిస్తామని వాళ్ళు ముందే చెప్పినారు వారు చెప్పిన విషయాన్ని కార్మికులుగా ఆర్టీసీ కార్మికులుగా అడుగుతున్నామన్నారు. ఇచ్చిన హామీలే నెరవేర్చండి, ప్రభుత్వంలో ఆర్టీసీను విలీనం చేయండి, కార్మికుల పని భారాన్ని తగ్గించండి, కార్మికులకు రావాల్సిన రెండు పే స్కేలు ఇప్పించండి ఇవి మీరు చెప్పిన ముఖ్యమంత్రి చర్చల ద్వారా పరిష్కరించి సమ్మె నివారిస్తారని అనుకుంటున్నాం, హక్కుల సాధన కోసం సమ్మెలోకి వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నాం కానీ ముఖ్యమంత్రి సమస్యలన్నీ పరిష్కరిస్తారని ఆశాభావంతో ఉన్నామని సమ్మెకు సన్నద్ధంగా పోస్టర్లు ఆవిష్కరించారు. అన్ని యూనియన్ల కార్మికులు, సిద్ధంగా ఉన్నారు, వేచి ఉన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అనివార్య పరిస్థితుల్లో మాత్రం సమ్మెకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాండురంగయ్య, జిల్లా సీనియర్ నాయకులు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు పి.రాము, ఎండి బేగ్, డిపో కార్యదర్శి బివై కోటయ్య, డిపో అధ్యక్షులు వెంకన్న, రాయన్న మధు, వెంకన్న, బాలునాయక్, అంజయ్య యున్నారు.

## పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయిక

### 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

తల్లీ,తండ్రీ,గురువు దైవంతో సమానమని,అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య, కరీం,ఉమాశంకర్,చిన్నయ్య, చంద్రశేఖర్,వెంకట్ నారాయణ నాయక్,సువర్ణ,కాటయ్య, వెంకట మహేష్,శ్రీనివాస్,శ్రీను, శంకర్ నాయక్,ఎండి హసీన్, విజయ్ కుమార్,చైతన్య, లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో భయం మొదలైంది.

**పాలకీడు అక్షిత ప్రతినిధి.**



కెసిఆర్ వరంగల్ భారీ బహిరంగ సభ తోటి కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో భయం మొదలైంది అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. పాలకీడు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ పరిపాలనే శ్రీరామరక్ష అని,వరంగల్ భారీ బహిరంగ సభ తోటి ఈ తెలంగాణ ప్రజలకు తెలిసిపోయింది అని, కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడే ఈ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం చాలా బాగుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక తెలంగాణ అభివృద్ధి కొంటుపడిపోయింది అని,కేవలం కొంతమంది నాయకుల సంపాదనల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతుంది తప్ప, తెలంగాణ ప్రజలను తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఆలోచన గాని,ఆచరణ గాని ఏ మాత్రం కూడా ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నాగేశ్వరరావు,నాయుడు, రవీందర్ సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఎస్ కు శుభాకాంక్షలు తెలిపిన భీమా లక్ష్మణ్



చేర్యాల, అక్షిత ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీమ లక్ష్మణ్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముఖ్య కార్యదర్శిగా రామకృష్ణ రావు గతంలో అందించిన విశేష సేవలను కొనియాడుతూ, ఆయన చేసిన సేవలను గుర్తు చేసినారు. ఇటీవల ఆయన కొత్తగా ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, రానున్న రోజుల్లో ఆయన సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి అన్ని రంగాలలో వేగవంతమైన పురోగతి సాధ్యం కావాలని ఆకాంక్షిస్తూ, నూతన సీఎస్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# తుపాకులు వీడి.. పోలీసులకు లొంగిపోండి..

## బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

**కరీంనగర్:అక్షిత ప్రతినిధి :**

మావోయిస్టులపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. నక్సలైట్ల చేతిలో తుపాకులు ఉన్నాయని చెప్పారు. నిషేధిత సంస్థలతో తాము చర్చలు జరపమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు పోటీ పడి మరి నక్సలైట్లను సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. పోలీసులను, రిపోర్టర్లను చంపితే.. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు ఎందుకు మాట్లాడలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇవాళ (ఆదివారం)కరీంగనర్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే నక్సలైట్లను నిషేధించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కుల గణనకు, కేంద్రం కుల గుణనకు అసలు పోలికే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన సర్వే అంతా తప్పుల తడక అని విమర్శించారు. పహాల్గాం సమస్యను శాంతి భద్రతల కోణంలో చూడాలని అన్నారు. హిందూ ముస్లిం కోణంలో అసలు చూడొద్దని బండి సంజయ్ కుమార్ తెలిపారు. కాగా.. కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ మధ్యలో ఉన్న కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్లు చేస్తోంది. ఈ చర్యలను సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం శాంతి సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలని రేవంత్‌రెడ్డి, కేసీఆర్ కోరారు. ఈ మేరకు శాంతికమిటీతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. అలాగే మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశం అయి శాంతి చర్చల గురించి చర్చించారు. కేంద్ర కాంగ్రెస్ నేతలతో మాట్లాడి ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## యుద్ధం వచ్చి విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఎలా?...

ముందుగానే ప్రాక్టీస్ చేస్తున్న పాక్

పంజాబ్ ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్‌లో నేడు బ్లాకౌట్ మాక్ డ్రిల్

రాత్రి 9 గంటల నుంచి 9:30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత

### పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో యుద్ధ సన్నద్ధత పరీక్ష

కంటోన్మెంట్ బోర్డు అభ్యర్థన మేరకు అధికారుల చర్యలు

భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు ముందస్తు సమాచారం

**అక్షిత ప్రతినిధి.**

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ ప్రాంతంలో అధికారులు అప్రమత్తమయ్యారు. యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత పరిస్థితుల్లో, అత్యవసర సమయాల్లో చేపట్టాల్సిన చర్యలపై సన్నద్ధతను పరీక్షించేందుకు ఈ రాత్రి అరగంట పాటు 'బ్లాకౌట్' విన్యాసం నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటల నుంచి 9:30 గంటల వరకు కంటోన్మెంట్ ఏరియాలో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయనున్నారు.ఈ బ్లాకౌట్ విన్యాసాన్ని విజయవంతంగా పూర్తిచేసేందుకు సహకరించాలని ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ), జిల్లా డిప్యూటీ కమిషనర్ మరియు స్థానిక స్టేషన్ హెడ్‌క్వార్టర్స్‌కు విజ్ఞప్తి చేశారు. విన్యాసం జరగనున్న నిర్దేశిత సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సిందిగా కోరారు.

# అ"పూర్వ" కలయిక





## ఘనంగా నేలకొండపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1993-1998 మధ్యకాలంలో 6 నుండి 10 తరగతి చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం పార్కు నందు ఘనంగా నిర్వహించారు. 27 ఏళ్ల అనంతరం కలుసుకున్న ఆత్మీయ మిత్రులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో గడిపారు. పసందైన వంటకాలతో సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా నాడు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి జ్యూట్ బ్యాగులను గిఫ్టులుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు విజయరాజ్ ధనమూర్తి జార్జ్ రషీద్ భాస్కర్రావు ప్రభాకర్ ఝాన్సీ మేడం రాగలత ఆశ సుధా టీచర్లని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గెట్ టు గెదర్ నిర్వహణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం (జర్నలిస్ట్ ) కాశీబోయిన శ్రీనివాస్ రామవరపు నాగరాజు దేవరశెట్టి మురళి శ్రీకాంత్ షావలి (పాషా ) నాగరాజు ( కానిస్టేబుల్) కాల్వ సుజాత శైలజ విజయలక్ష్మి పేరాల నాగమణి భవాని జి శిరీష వెలగపూడి శేఖర్ రఘునాథ్ ఖాజా నసీరుద్దీన్ సామల వెంకటేశ్వర్లు గౌస్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ 56వ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన మాడ్గులపల్లి మండల నాయకులు

### అమనగల్లు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి/వేములపల్లి :**






మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి 56 వ జన్మ దిన వేడుకలను ఆదివారం మాడ్గులపల్లి, వేములపల్లి మండలాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదయ్య తోపుచర్ల గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య , సంకలమద్ది మధుసూధన్ రెడ్డి, వల్లపుదాసు వేణు తదితరులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమనగల్లుగ్రామంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో వేములపల్లి మండలంఆమనగల్లు గ్రామంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ-ప్రవీణ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చి లో సంఘ కాపరి ఎర్రచర్ల సమూయేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సంఘ పెద్దలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్ లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా సబ్బండా వర్గాల సంక్షేమాన్ని కోరే జననేత కుల మతాలకు అతీతంగా ప్రజాసేవే తన లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా దేవుడు దీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యర్రచర్ల సమూయేలు, మెరుగు దావీదు, ఎర్రచర్ల ప్రేమ్ సాగర్, వల్లంపట్ల బిక్షం, వల్లంపట్ల శ్యామ్సన్, వల్లంపట్ల అబ్రహం, చిట్యాల బిక్షం, వల్లంపట్ల చిన్న ప్రవీణ్, యర్రచర్ల శ్యామ్సోను, వల్లంపట్ల ప్రేమ్ కుమార్, యర్రచర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల దొరలను ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ఓబన్న

**కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది**

**రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం**

**వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం**

**వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి**

**వడ్డెర కులస్తులు చేసిన సహాయం మరిచిపోలేను.....**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

కోదాడ అక్షిత ప్రతినిధి











తెల్లదొరలను ఎదురొడ్డి నిలిచిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఎమ్మెల్సీ ఏసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరీ పేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య రాష్ట్ర నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ నాయకులు ఒంటి పులి శీను బత్తుల ఉపేందర్ చింతల నాగేశ్వరరావు లింగయ్య బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు

## గాజుల రామారం డివిజన్‌లో మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే, ఎంపీ సంయుక్తంగా పాల్గొన్న వేడుకలు**







అక్షిత న్యూస్ / గాజులరామారం :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి క్రమంలో గాజుల రామారం డివిజన్ పరిధిలోని షిర్డీ హిల్స్, మహదేవపురం, ఉషోదయ కాలనీ ప్రాంతాల్లో ఎమ్మెల్యే, ఎం.పి , ప్రజాప్రతినిధులు కలిసి మూడు ముఖ్య అభివృద్ధి పనులకు ప్రారంభించారులి?శిర్డీ హిల్స్‌లో రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన సాయి చిల్డ్రన్స్ పార్క్, బాలాజీ పార్క్ ప్రారంభం . పిల్లల వినోదానికి, ప్రజలకు ఆహ్లాదంగా ఉండేలా ఈ పార్కులను రూపొందించమన్నారు.మహదేవపురంలో రూ.90 లక్షలు ఖర్చుతో మహదేవపురం పార్క్ నిర్మాణం. ఇది స్థానికులకు విశ్రాంతికిగానూ, ఆరోగ్య పరిరక్షణకు మార్గంగా ఉపయోగపడనుంది.ఉషోదయ కాలనీ ఫేజ్-1 లో రూ.40 లక్షలు సీసీ రోడ్ పూర్తి.ప్రజల రవాణా సౌకర్యానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, “మౌలిక వసతుల కల్పనే మా లక్ష్యం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా ప్రథమ కర్తవ్యం. అవసరమైతే మరిన్ని నిధులు కూడా మంజూరు చేయిస్తాను,” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కూడా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, “నాగరిక జీవనానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది. ఎంపీగా కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో నిధుల సమీకరణ కోసం కృషి చేస్తాను అని , అభివృద్ధి పనుల్లో నా భాగస్వామ్యం ఉంటుంది,” అని అన్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**సిపిఎం రాష్ట్ర నేత మల్లేశ్**

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు పతనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు తెలుకుంట్ల పాపిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు ఉన్నారు.

## ఘనంగా వస్త్రాలంకరణ మహోత్సవం

**చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు**

అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:

మండల కేంద్రంలోని వివిఎస్ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన వేములపల్లి మండల కేంద్రానికి చెందిన తోట రామకృష్ణ - అనిత దంపతుల కుమార్తెలు, కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి ఎంపీపీ కో అప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, మాజీ వార్డు సభ్యుడు వల్లపుదాసు ధనయ్య, తెలంగాణ రజాకసంఘం నాయకుడు నల్లగంతుల శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మేడి ప్రవీణ్, తోపాటు వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మనిచ్చిన గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

జన్మనిచ్చిన తాటిపాముల గ్రామ రుణాన్ని ఏనాడు మర్చిపోను అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం లో 20 కోట్ల రూపాయలతో నిర్మించే యస్వంతపూర్ వాగుపై చెక్ డ్యామ్, రెండు వరసల వంతెన, 1 కోటి రూపాయలతో సిసి రోడ్లు,1 కోటి రూపాయలతో డ్రైనేజి నిర్మాణ పనులకి శంఖుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు వాగుపై 20 కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని, దేవాదుల చివరి ప్యాకెజ్ నుండి చెన్నూరు రిజర్వాయర్ నుండి సాగునీరు తాటిపాముల మీదుగా తిరుమలగిరి తరలిస్తామని తెలిపారు. నా చిన్నతనంలో ఆ వాగుపై ఆడుకున్నామని గత జ్ఞాపికలు గుర్తు చేశారు.నలమాద రాఘవరెడ్డి మానవడిగా ఈ గ్రామం లో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని 1 కోటి రూపాయలతో ఎంపిపిస్ పాఠశాల భవనం, 1 కోటి రూపాయలతో జడ్పీ హెచ్ ఎస్ భవనం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నా తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి పేరుమీద త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కొక్క మిషన్ 7000 రూపాయలు విలువ చేసే 600 కుట్టు మిషన్లు మహిళలకి ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. మరొక సారి గ్రామానికి వచ్చి గ్రామం అభివృద్ధిపై అందరితో మాట్లాడి గ్రామం అవసరాలు అన్ని తీర్చుతానని హామీ ఇచ్చారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తాటిపాముల గ్రామానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పుడు పైలెట్ ప్రాణాలను లెక్క చేయకుండా దేశ రక్షణ కొరకు పోరాడినాడు ఇప్పుడు రైతుల సంక్షేమం కోసం పంట కొరకు సాగు నీరు ఇచ్చే నీటిపారుదల శాఖ మంత్రిగా అలాగే పంట పండిన వడ్లు కొనే పౌర సరఫరాల శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తూ ప్రతి పేదోడి కంచంలో సన్న బియ్యం పెడుతున్నాడు.భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రము అత్యధికంగా వరి పంట పండించి రికార్డు సృష్టించిందని




తెలిపారు. వానాకాలం 151 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగి లో 127 లక్షల మెట్రిక్ టన్నులు పండించి రెండు సీజన్ లలో ప్రతి ఊరు ధాన్యం రాశులతో కళ కళ లాడిందని తెలిపారు. వరి పంట పడించటంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధమ స్థానం లో ఉండి ప్రతి పేదోడి కంచంలో సన్నబియ్యం పెట్టి అన్నపూర్ణగా మారిందని తెలిపారు.తాటిపాముల రైతులకోసం నేడు చెక్ డ్యామ్ పనులకు శంఖుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉండని త్వరలో ఎస్ ఎల్ బి సి పూర్తి అయితే ఉమ్మడి నల్గొండ జిల్లా సస్యాశ్యామలం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సుధీర్ రెడ్డి,ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఇరిగేషన్ ఎస్ ఈ రమేష్ బాబు,ప్రజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నామ క్రిష్ణయ్య జన్మదిన వేడుకలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామ క్రిష్ణయ్య జన్మదినం సందర్భంగా స్థానిక మధుకాన్ ఎంప్లాయిస్ కేక్ కట్ చేసి తలసేమియ బాధితులకు రక్తదానం ఖమ్మం అన్న క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఏవీపీ కోటయ్య డీజీఎం కేన్ అప్పారావు ఏజీఎం హెచ్ ఆర్ నరేష్ సంస్థ అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.




## జీళ్ళచెరువులో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవలే కొద్ది రోజుల క్రితం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన వేముల వినోద్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య కోరిక మేరకు అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ స్పందించి క్వింటా బియ్యం, కొంత అర్థిక సహాయం చేశారు. ముందుగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించారు. వారికి మనోధైర్యం కల్పించి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు




ప్రద్యుమ్న చారి కూసుమంచి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు జిల్లా నాయకులు పంజాల రాజేష్,కళ్లెం శేష్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ గ్రామస్థులు వేముల యాదగిరి అద్దంకి ప్రభాకర్ మాదారపు వీరబాబు మామిళ్ళపల్లి రామాచారి వల్లెపు సంగయ్య కుమ్మరికుంట్ల గురవయ్య యలమంచి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి!

సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది.1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను



నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది.

జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# ప్రశాంతంగా నీట్ పరీక్షలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ,అక్షిత ప్రతినిధి :**

నీట్ (యూజీ)- 2025 ప్రవేశ పరీక్ష నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను ఆమె జిల్లా ఎస్పీ శరత్చంద్ర ప్రవర్ తో కలిసి తనిఖీ చేశారు. పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన నీట్ పరీక్ష కేంద్రానికి వెళ్లి అక్కడ పరీక్షకు హాజరైన అభ్యర్థులు ,గైర్హాజరైన అభ్యర్థుల వివరాలు, ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, తనిఖీలు,ఇతర ఏర్పాట్లను, సౌకర్యాలను ఆమె పరిశీలించడమే కాకుండా,



పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్, నీట్ నోడల్ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కాగా నల్గొండ జిల్లాలో నీట్ పరీక్ష కోసం 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2087 మంది అభ్యర్థులను పరీక్ష రాసేందుకు కేటాయించడం జరిగింది. ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షకు 2006 మంది అభ్యర్థులు హాజరుకాగా, 81 మంది గైర్హాజరయ్యారు. 96.1% అభ్యర్థులు నీట్ పరీక్ష రాసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కాగా నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన గేట్ నుండి పరీక్షా కేంద్రం వరకు వాహన సదుపాయం ఏర్పాటు చేసింది. అంతేకాక ఇంద్రియ విద్యాలయాకి వెళ్లేందుకు కూడా వాహనాలు ఏర్పాటు



చేసింది. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్,అదనపు ఎస్ పి రమేష్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి,తహసీల్దార్ హరిబాబు, ఇతర అధికారులు ఉన్నారు.


# ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**మిర్యాలగూడ, మే 4 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జన్మదినం వేడుకలు ఆదివారం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అభిమానులు, బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అభినందించారు. కేక్ కట్ చేశారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.స్కైల్యాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు





బాలు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఆరిఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నాయకులు సిద్దునాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, నాయకులు కొమ్ము శ్రీనివాస్, ఉబ్బపల్లి కాశయ్య, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంఇఓలు బాలాజీ నాయక్, బాలునాయక్, లక్ష్మణ్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఎండి అస్లాం, జర్నలిస్టులు రంగ శ్రీనివాస్, మందా సైదులు, రాంప్రసాద్, నాగరాజు, బొంగరాల మట్టయ్య, జంగా లక్ష్మణ్ యాదవ్, మేడ సురేందర్రెడ్డి, గుడిపాటి నవీన్, ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# పరాగ్ పోరాడినా.. ఉత్కంఠ పోరులో కోల్‌కతాదే విజయం

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 18వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసులోకి కోల్‌కతా నైట్ రైడర్స్ దూసుకొచ్చింది. ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్ ను ఒక్క పరుగు తేడాతో ఓడించింది. రియాన్ పరాగ్(95) పవర్ హిట్టింగ్‌తో భయపెట్టినా.. హర్షిత్ రానా(2-41) రెండు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అయితే.. 20వ ఓవర్లో శుభమ్ దూబే(25) 6, 4, 6 బాదడంతో కోల్‌కతా శిబిరంలో కలవరం మొదలైంది. కానీ, రెండో పరుగు తీసే క్రమంలో జోఫ్రా ఆర్చర్(12) రనౌటయ్యాడు. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో గెలుపొందిన రహానే బృందం ప్లే ఆఫ్స్ అశల్ని సజీవంగా ఉంచుకుంది. ఐపీఎల్ 18వ సీజన్‌లో మరో ఉత్కంఠ పోరు. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ సమిష్టి ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఆండ్రూ రస్సెల్(57 నాటౌట్) మెరుపులతో భారీ స్కోర్ కొట్టిన కోల్‌కతా ప్రత్యర్థిని 2025 పరుగులకే కట్టడి చేసింది. ఛేదనలో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(4)మరోసారి నిరాశపరిచాడు. వైభవ్ అరోరా బౌలింగ్‌లో టైమింగ్‌కు కుదరక.. అజింక్యా రహానే చేతికి చిక్కాడు. ఆ తర్వాత మోయిన్ అలీ(2-15), వరుణ్ చక్రవర్తి(2-11)లు తిప్పేయడంతో యశస్వీ జైస్వాల్(34), ధ్రువ్ జురెల్(0), హసరంగ(0)లు పెవిలియన్ చేరారు. 71కే సగం వికెట్లు కోల్పోయిన జట్టును గెలిపించేందుకు కెప్టెన్ రియాన్ పరాగ్(95), హెట్‌మైర్(29)లు భుజానికెత్తుకున్నారు.




## ఒకే ఓవర్లో 5 సిక్సర్లు.. ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పరాగ్..!

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్‌లో పవర్ హిట్టింగ్‌తో చెలరేగిపోతున్నారు కుర్రాళ్లు. బౌలర్ ఎంతటివాడైనా సిక్సర్ల మోతతో స్టేడియాలను హోరెత్తిస్తున్నారు. టైమింగ్ కుదిరిందంటే చాలు బంతిని అలవోకగా స్టాండ్స్‌లోకి పంపుతున్నారు. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్(%=అఖుఅౄఖుతీఖుస్త్ర%) అదే పని చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్నర్ మోయిన్ అలీ(%వీశీవవఅ ాూశ్రీఱ%)కి చుక్కలు చూపించాడు. వరుసగా 5 బంతుల్ని సిక్సర్లుగా మలిచాడు. లెగ్ సైడ్, స్విష్ షాట్.. ఇలా అద్భుత షాట్లతో అలరించిన పరాగ్ అరుదైన క్లబ్‌లో చోటు సంపాదించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే ఓవర్లో ఐదు సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో ఐదో బ్యాటర్‌గా పరాగ్ రికార్డు సృష్టించాడు. తన విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన అతడు రింకూ సింగ్(%=ఱఅఓబ ాఱఅస్త్రష్ట%) తర్వాత ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్‌లో ఒకే ఓవర్లు ఐదు సిక్సర్ల వీరుడు మాత్రం క్రిస్ గేల్(%జష్ట్రతీఱం +ుఎశ్రీవ%). ఈ చిచ్చరపిడుగు 2012లో లెగ్ స్పిన్నర్ రాహుల్ శర్మను ఉతికేస్తూ ఐదుసార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. 2020లో కింగ్స్ లెవన్ పంజాబ్ పేసర్ కాట్రెల్ బౌలింగ్‌లో రాహుల్ తెవాటియా ఐదు సిక్సర్లతో రికార్డు నెలకొల్పాడు.





# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో నిర్ణయం

## టియుడబ్ల్యూజే వినతిపై స్పందించిన మంత్రి

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం సమర్పించారు. జిల్లా సంఘం అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకంకొద్ది సంవత్సరాలుగా అమలు కావడంలేదని ,అందువల్ల అనేకమంది జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర నష్టం జరిగిందని వివరించారు. తమ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారధిగా ఉన్న జర్నలిస్టులకు సరైన వైద్యం అందించాలని అన్నారు. జర్నలిస్టుల్లో చాలా మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారని తెలిపారు. వైద్యం భారంగా మారిందని మంత్రి దృష్టికి తెచ్చారు.అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్య పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో తమ యూనియన్ రాష్ట్ర నాయకత్వం విన్నవించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం వల్ల, సకాలంలో సరైన వైద్యం లభించడం లేదని పేర్కొన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు, పది పదిహేను రోజుల్లో హైదరాబాదులో ఒక సమావేశాన్ని నిర్వహిస్తామని, దానికి జర్నలిస్టు యూనియన్ నాయకులతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులను కూడా పిలిచి చర్చిస్తామని హామీ ఇచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని మంత్రి రాజ నర్సింహ తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని అన్నారు. సీనియర్ జర్నలిస్టు పానుగంటి కృష్ణ, ఎన్ టీవీ శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిక్, రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, దయాళ్, మేఘా రాజ్ నాయక్, ఫోటో జర్నలిస్టులు ఆరిఫ్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..


## కేవైసీ వ్యవస్థ సెంట్రలైజ్ దిశగా కృషి : సెబీ చైర్మన్

మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఇతర మార్కెట్ నియంత్రణ సంస్థలతో కలిసి కేవైసీ వ్యవస్థ సెంట్రలైజ్ దిశగా కృషి చేస్తుందని సెబీ చైర్మన్ తుహిన్ కాంత్ పాండే తెలిపారు. కేంద్రీకృత కేవైసీ వ్యవస్థను రూపొందించడానికి పనిచేస్తున్న కమిటీకి ఆర్థిక కార్యదర్శి నేతృత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సెబీ చైర్మన్ వెల్లడించారు. అయితే, దీనికి ఎలాంటి కాలపరిమితిని నిర్ణయించనప్పటికీ.. త్వరలో పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కేంద్రీకృత కేవైసీ వ్యవస్థ ప్రత్యేకతను వివరిస్తూ.. ఈ వ్యవస్థ చాలా ప్రభావవంతంగా ఉంటుందని, ఇక్కడ కేవైసీ ఒకే చోట జరుగుతుందన్నారు. కేవైసీ అన్ని ప్రదేశాల్లో ఆటోమేటిక్‌గా జరుగుతుందని చెప్పారు.



# ఈదురు గాలులతో భారీ వర్షం

## పంట నష్టంతో రైతుల బెంబేలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా లో ఆదివారం సాయంకాలం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం దంచుకొట్టింది, చేర్యాల కొమురవెల్లి దులుమిట తోగుట సిద్దిపేట తదితర మండలాలలో ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. చేర్యాల ఆకునూరు రహదారి మధ్య చెట్లు నేలకొరిగాయి, రాకపోకలకు అంతరాయం జరిగింది. రాళ్ల వర్షానికి మార్కెట్లలో పలుచోట్ల ధాన్యం తడిసిపోగా, కొన్ని గ్రామాలలో మామిడి కాయలు నేలకు రాలాయి, అకాల వర్షాలకు మామిడి తోటలు దెబ్బతిన్నందున, మార్కెట్లో వరి ధాన్యం తడిసినందున, ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతులు కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండలంలోని శోభనాద్రి పురం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో 1999–2005 ఏడోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటిహెడ్మాస్టర్ పద్మయ్య, యాదగిరి, వీరయ్య,పవన్ కుమార్, నిర్మల, హేమలత,జేబున్నిస బేగంలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామి ని దర్శించుకున్న బీసీసీఐ హెచ్ సి ఏ. పిచ్ క్యూరేటర్




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మల్లన్న స్వామి దయతో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మరియు ఇండియా క్రికెట్ టీమ్ మరిన్ని విజయాలు సాధించి మన ఇండియా కూ మంచిపేరుతేవాలనిఅన్నారు.మల్లన్న స్వామి దయతో మన సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ ప్లే అఫ్ కు చేరుకోవాలని కోరుకుంటూన్నను.మల్లన్న స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న వై ల్ చంద్రశేఖర్ ని కొమురవెల్లి దేవస్థానం సూపరడెంట్ సురేందర్ రెడ్డి,మరియు ఆలయ అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ సన్మానంచినారు. ఇట్టి కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్, పాల్గొన్నారు.

## విద్య నేర్పిన గురువులకు ఎంతో రుణపడి ఉంటాం

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం నాగపురి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 2004–5 సం" లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు, ఆదివారం 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు విద్యను బోధించిన గురువులు హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు



అందరూ గురువులకు సన్మానం చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ విద్యను నేర్పిన గురువులకు మరియు నీడనిచ్చిన పాఠశాలకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని పాఠశాల పూర్వ విద్యార్థిగా నాగపురి ఉన్నత పాఠశాల బాగు కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు విద్య నేర్పిన గురువులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టు పూడిక తీత షురూ

## ఇరిగేషన్ పనులు వేగవంతం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మిర్యాలగూడ మే 4 అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు .ఆదివారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, పౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు కు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో 23,000 కోట్ల రూపాయలను ఇరిగేషన్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను కేటాయించి నీటిపారుదల శాఖ బలపడేలా ముందుకెళు తున్నామని చెప్పారు. పూడిక కారణంగా నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిన అన్ని ప్రాజెక్టులలో పూడికతీత పనులు చేపడుతున్నామని, ప్రత్యేకించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎస్ఎల్బిసి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ స్థాయిలో చర్చించి ఒక ఎక్స్పర్ట్ కమిటీని వేసి ఆ కమిటీ సూచనల మేరకు పనులను ముందుకు తీసుకెళ్తామని, త్వరలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టును చాలా కాలం నిర్లక్ష్యానికి గురి చేసిందని, అలాంటిది తాము అధికారంలోకి రాగానే 1,800 కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి పనులు మెదలు పెట్టామన్నారు. అలాగే గంధమళ్ళ, ఉదయ సముద్రం ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో చేపట్టిన ప్రాజెక్టులన్నింటిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు పనులు




వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరంపై ఎక్కువ దృష్టిలో కేంద్రీకరించి కట్టినప్పటికీ అది కూలిపోయిందని, కాళేశ్వరం పై పెట్టిన ఖర్చు అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సరిపోయేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ ఇరిగేషన్ చెరువులు అన్నిటికీ మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్ల కొరత తీర్చేందుకుగాను ప్రతి సీఈ కింద 50 నుండి 100 మంది లస్కర్లను అవుట్సోర్సింగ్ పద్ధతిపై నియమించుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 1,800 పోస్టులను 33 జిల్లాలకు కేటాయించామని తెలిపారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూ సేకరణను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మంత్రి ఆదేశించారు.పౌరసరఫరాలపై సమీక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా , నిలిచిందని గత సీజన్లో 66 లక్షల 70,000 ఎకరాలలో 153.5 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా, ఈ రబీ సీజన్లో 55 లక్షల ఎకరాలలో 127 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే అధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మిగిలిపోయిందని అన్నారు. దీంతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని, 80 నుండి 84 శాతం జనాభాకు ఉచితంగా ప్రతి మనిషికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడేదని, జనాలు తినడానికి ఉపయోగపడలేదని దీనిపై సన్న బియ్యం పై 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బ్రాహ్మణ వెల్యంలో వంటి కాలువలను సైతం పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి చేపట్టడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. తనకు అత్యంత బాగా నచ్చిన పథకాలలో సన్న బియ్యం పథకం ఒకటని, ఇది పూర్తిగా పేదవాడి పథకం అని, పేదవాడు అన్నం తిని చల్లగా ఉన్నప్పుడే పేద ప్రజల సంక్షేమాన్ని చూసిన ప్రభుత్వంగా ప్రభుత్వం పేరు గడిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పైన రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఇతర ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు.ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు అత్యధికంగా 1700 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్లపై 150 కోట్లు ఖర్చు పెట్టేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి జూలైలో రహదారుల నిర్మించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌకధర దుకాణాల పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని, 15 రోజుల పాటు

సన్నబియ్యం అమ్మేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రికి ఆయన సూచించారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల కింద నిర్వహణ కోసం నిధులు కేటాయించాలని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శివన్నగూడెం కింద కిస్టాపురం వరకు కాలువలను పొడగించినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతానికి సాగునీరు అందుతుందని, ఎస్ఎల్బీసీ లైనింగ్ కు 442 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అయితే రానున్న కాలంలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తయితే, ఉదయ సముద్రం కింద ఆయకట్టు పెరగడం వల్ల మొత్తం సుమారు మూడు లక్షలకు పైగా ఆయకట్టు పెరగనున్న దృష్ట్యా కాలువ లైనింగ్ తో పాటు, కాలువలను వెడల్పు చేయాలని, తర్వాత లైనింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఆంధ్ర నుండి వస్తున్న ధాన్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ఖమ్మం నుండి




ధాన్యం ఎక్కువగా వస్తున్నదని, అక్కడి నుండి ధాన్యం రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడే ఆస్కారం ఉందని అన్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్




కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధ మల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతులకు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు. లస్కర్ల కొరతను తీర్చాలని



ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లాయిపల్లి, బున్యాధిగాని కాలువ తదితర కాలువల కింద నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరారు. శాలిగౌరారం ప్రాజెక్టు షట్టర్లు పనిచేయడం లేదని, గుర్రపుడెక్క ఎక్కువగా ఉందని వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ విషయంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలువల కింద భూ సేకరణ పనులు వేగవంతం చేసేందుకు 500 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు .మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని, మునుగోడు నియోజకవర్గంలో 148 గొలుసు కట్టు చెరువులు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయాయని, వీటికి మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని, మునుగోడు ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని ,అందువల్ల ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, పెద్ది పాకాల రిజర్వాయర్ నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని, ఫోగిళ్ల, కొంకలపల్లి, అంబా భవాని, ఏకెబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు పూర్తిచేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖపై జరిగిన చర్చ సందర్భంగా దేవరకొండ పరిధిలోని రైస్


మిల్లర్లకు ఇదివరకే నిర్దేశించిన ధాన్యం కేటాయింపు లక్ష్యం పూర్తయినందున ధాన్యం కేటాయింపును పెంచి ప్రస్తుత రబీలో వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ఆదేశించాలని కోరారు .భువనగిరి ఎమ్మెల్యే కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధాన్యం కొనుగోలులో తన నియోజకవర్గంలో ఎక్కడ తాలూ, తరుగు పేరుతో ధాన్యాన్ని తీయడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కి సంబంధించి బునియాది గాని కాలువ, పిల్లాయిపల్లి కాలువలకు 500 కోట్లు ఇవ్వడం సంతోషమని, అయితే కాల్వపనులను త్వరగా మొదలుపెట్టి పూర్తిచేయాలని , కాలువలకు సంబంధించి భూసేకరణ త్వరితగతిని పూర్తిచేయాలని, బస్వాపురం ప్రాజెక్టు భూసేకరణకు పెండింగ్లో ఉన్న నిధులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆపరేషన్ ఓటీలను క్లియర్ చేయాలని కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని, నిడమనూరు చెరువును నింపుకునేందుకు అనుమతి ఇవ్వాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింది ఎత్తిపోతలను గురించి ఆలోచించాలని , జంగిల్ క్లియరెన్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న రూ1.20కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలని, డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, ఉదయసముద్రం కింద కృష్ణంపల్లి వరకు కాలువను పొడిగించాలని, మునుగోడు నియోజకవర్గానికి ఇటీవల కాలంలో ఫార్మ కంపెనీలు వస్తున్నాయని దీనివల్ల భూ సారం కోల్పోతుందని, అందువల్ల వీటిని నిలువరించాలని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లారీలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, తాలూ,తరుగు వంటివి తీయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .మరో ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహన్ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్, సమాచార పౌరసంబంధాల శాఖ ఇన్చార్జి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన సమస్యలపై సమాధానాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు శ్రీనివాసరావు, అహ్మద్ హుస్సేన్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, హనుమంతరావు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆర్డీఓలు హాజరయ్యారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఎట్టకేలకి నితిన్ తమ్ముడు రిలీజ్‌పై క్లారిటీ వచ్చేసింది..

నితిన్ ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరించే వారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాలు కూడా మంచి హిట్స్ అయ్యేవి. కాని ఈ మధ్య ఆయన చేసిన ప్రయోగాలు ఫలించడం లేదు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయి మంచి హిట్స్ దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి హిట్ దక్కించుకుంటుంది అని అందరు అనుకున్నారు. కాని అది కూడా నిరాశపరిచింది.. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. తమ్ముడు చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులని తప్పక ఆకట్టుకుంటుందని అంటున్నారు. 'వకీల్ సాబ్'తో మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి.






# మహేష్ హీరోయిన్‌కి ఇంకా పెళ్లే కాలేదు..

### త్వరలో తల్లి కాబోతుందంటూ ప్రచారం

మహేష్ బాబు నటించిన నాని చిత్రంలో కథానాయికగా నటించి తెలుగు ప్రేక్షకులని అలరించిన అందాల ముద్దుగుమ్మ అమీషా పటేల్. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఈ అమ్మడు బాలీవుడ్‌లోను అనేక సూపర్ హిట్ చిత్రాలలో నటించింది. 49 ఏళ్ల వయస్సు వచ్చిన కూడా ఈ అమ్మడు ఇంకా పెళ్లి చేసుకోలేదు. స్టిల్ బ్యాచిలర్. అయితే ఈ వయస్సులో కూడా తాను పెళ్లి చేసుకోకపోవడం పట్ల ఎలాంటి బాధలేదని అంటుంది. పెళ్లికి ఎప్పుడు తను ప్రాధాన్యత ఇవ్వలేదని, తన పనిని ఎక్కువగా ఇష్టపడతానని అంటుంది. రిలేషన్ షిప్ లోకి ఎంటర్ కావాలంటే దానికి కొంత సమయం కేటాయించాలి. అలానే కొంత ఇంత ఇంట్రెస్ట్ కూడా ఉండాలి. ఇప్పుడు అవి రెండు తనకి లేవని అమీషా పేర్కొంది.






# 'హరి హర వీరమల్లు' ఫైనల్ షెడ్యూల్ కోసం పవన్ రెడీ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం చారిత్రక నేపథ్యంలో రూపొందుతోంది. 'రూల్స్ రంజన్' ఫేమ్ జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్, పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం చిత్రీకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానుంది.

# 'పార్కింగ్' దర్శకుడితో కొత్త సినిమా ప్రారంభించిన శింబు

తమిళ స్టార్ హీరో సిలంబరసన్ టీఆర్(శింబు) మళ్లీ వరుస ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు. ఇప్పటికే మణిరత్నం దర్శకత్వంలో రాబోతున్న థగ్ లైఫ్ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్న శింబు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను ఒకే చేశాడు. శింబు తన తదుపరి చిత్రం 49'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమా శనివారం చెన్నైలో గ్రాండ్ లాంచింగ్‌తో ప్రారంభమైంది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సంతానం కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరిద్దరూ 2015లో వచ్చిన 'వాలు' చిత్రం తర్వాత మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. 'పార్కింగ్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రం నిర్మితమవుతోంది. సిలంబరసన్‌కు జోడీగా 'డ్రాగన్' ఫేమ్ కాయదు లోహర్ నటిస్తుండగా, సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

सड़क परिवहन एवं राजमार्ग मंत्रालय, भारत सरकार | भारतीय राष्ट्रीय राजमार्ग प्राधिकरण

# ₹6100 కోట్ల విలువైన ప్రాజెక్టులతో తెలంగాణ సాధికారత



"మా ప్రభుత్వం నిరంతరం దేశ భవిష్యత్ తరాలకు అవరోధాలు లేని అనుసంధానత, వేగవంతమైన అభివృద్ధి, మెరుగైన భద్రత మరియు శ్రేయస్సుకు కృషి చేస్తుంది."

నరేంద్ర మోదీ

## శంఖుస్థాపన మరియు జాతికి అంకితం

### ఆసిఫాబాద్

**జాతికి అంకితం**

**NH-363** మంచిర్యాల - తెలంగాణ/మహారాష్ట్ర సరిహద్దు వరకు 4 వరుసల రహదారి నిర్మాణం
పొడవు : 94.6 కి.మీ., వ్యయం: ₹3526 కోట్లు

**NH-61** నిర్మల్ - ఖానాపూర్ సెక్షన్‌లో 2 వరుసల పేవ్డ్‌షోల్డర్‌తో రహదారి నిర్మాణం
పొడవు : 17.79 కి.మీ., వ్యయం: ₹127 కోట్లు

**NH-44** నాగ్‌పూర్ - హైదరాబాద్ సెక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణం
పొడవు : 1 కి.మీ., వ్యయం: ₹29 కోట్లు

**NH-44** నాగ్‌పూర్ - హైదరాబాద్ సెక్షన్‌లో సర్వీస్‌రోడ్లు మరియు జంక్షన్‌ల అభివృద్ధి
పొడవు : 2 కి.మీ., వ్యయం: ₹18 కోట్లు

**శంఖుస్థాపన**

**NH-44** నాగపూర్ - హైదరాబాద్ సెక్షన్‌లో 4 అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం
పొడవు : 8 కి.మీ., వ్యయం: ₹173 కోట్లు

**NH-63** ఆర్మూర్ - జగిత్యాల - మంచిర్యాల సెక్షన్‌లో 4 వరుసల రహదారి విస్తరణ
పొడవు : 3 కి.మీ., వ్యయం: ₹29 కోట్లు

### హైదరాబాద్

**జాతికి అంకితం**

**NH-44** ఆరాంఘర్ - శంషాబాద్ సెక్షన్లో 6 వరుసల రహదారి విస్తరణ
పొడవు : 10 కి.మీ., వ్యయం: ₹301 కోట్లు

**NH-202** అంబర్‌పేట్ x రోడ్డు వద్ద 4 వరుసల ఫ్లై ఓవర్ నిర్మాణం
పొడవు : 1.66 కి.మీ., వ్యయం: ₹266 కోట్లు

**NH-65** పూణే - హైదరాబాద్ సెక్షన్‌లో BHEL జంక్షన్ వద్ద 6 వరుసల ఫ్లై ఓవర్ నిర్మాణం
పొడవు : 1.65 కి.మీ., వ్యయం: ₹173 కోట్లు

**NH-44** నాగ్‌పూర్ - హైదరాబాద్ సెక్షన్‌లో 5 అండర్‌పాస్‌లు నిర్మాణం
పొడవు : 7.8 కి.మీ., వ్యయం: ₹148 కోట్లు

**NH-163** హైదరాబాద్ - వరంగల్ సెక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణం
పొడవు : 1.7 కి.మీ., వ్యయం: ₹36 కోట్లు

**శంఖుస్థాపన**

**NH-930P** గౌరెల్లి - వలిగొండ సెక్షన్‌లో రెండు వరుసల పేవ్డ్‌షోల్డర్ రహదారి విస్తరణ
పొడవు : 42 కి.మీ., వ్యయం: ₹683 కోట్లు

**NH-65** హైదరాబాద్ - విజయవాడ సెక్షన్‌లో ఫ్లైఓవర్, 12 అండర్‌పాస్‌లు మరియు సర్వీస్ రోడ్ల నిర్మాణం
పొడవు : 12 కి.మీ., వ్యయం: ₹397 కోట్లు

**NH-163** హైదరాబాద్ - యాదగిరి సెక్షన్‌లో ఫ్లైఓవర్ మరియు 3 అండర్‌పాస్‌లు నిర్మాణం
పొడవు : 5 కి.మీ., వ్యయం: ₹125 కోట్లు

**NH-44** నాగపూర్ - హైదరాబాద్ సెక్షన్‌లో అండర్‌పాస్ మరియు సర్వీస్ రోడ్ల నిర్మాణం
పొడవు : 3 కి.మీ., వ్యయం: ₹41 కోట్లు

## ప్రయోజనాలు

- తెలంగాణ, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అవాంతరం లేని, సురక్షితమైన మరియు వేగవంతమైన ప్రయాణం.
- రామగుండంలోని NTPC ప్లాంట్, సింగరేణి బొగ్గు గనులు, కాళేశ్వరం దేవాలయం (దక్షిణ కాశీ) లకు మెరుగైన అనుసంధానం.

- ప్రయాణికులకు ఇబ్బంది లేని రాకపోకలు, సరుకు రవాణా సులువు మరియు వేగవంతం.
- ఆరాంఘర్ - శంషాబాద్ ప్రాంతంలో వాణిజ్య/పారిశ్రామిక ఆర్థికాభివృద్ధి వేగవంతం.

- నిర్మల్-జగిత్యాల్ సెక్షన్ మధ్య ప్రయాణ సమయం మరియు వ్యయం తగ్గింపు
- శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం & వారసత్వ ప్రదేశాలను అనుసంధానించడం ద్వారా పర్యాటక రంగానికి ప్రోత్సాహం.

- అంబర్‌పేట & BHEL జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గింపు, పారిశ్రామిక కారిడార్ మరియు ఆర్థిక మండలాలకు సులభమైన మరియు వేగవంతమైన అనుసంధానం

- మహబూబాబాద్, కొత్తగూడెం యొక్క ఆకాంక్షిత మరియు గిరిజన జిల్లాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధి.
- భద్రాచలం దేవాలయము, పోచంపల్లి మొదలైన పర్యాటక ప్రదేశాలు అనుసంధానం ద్వారా ప్రయాణం వేగవంతం.

- అండర్‌పాస్‌ల నిర్మాణం ద్వారా మెరుగైన రహదారి భద్రత మరియు వివిధ పట్టణాలలో ట్రాఫిక్ రద్దీ తగ్గింపు.
- ఇంధనం ఆదా, కాలుష్యం మరియు వాహన నిర్వహణ వ్యయం తగ్గింపు.

## నితిన్ గడ్కరి

కేంద్ర రోడ్డు రవాణా & రహదారుల శాఖ మంత్రి

**వారి అమృత హస్తాల మీదుగా**

**సోమవారం 05 మే, 2025**
**ఉదయం 10:00 గంటలకు, కాగజ్‌నగర్ X రోడ్, (ఆసిఫాబాద్) | సాయంత్రం 05:00 గంటలకు, అంబర్‌పేట GHMC గ్రౌండ్స్ (హైదరాబాద్)**

**వీరి ఘనమైన సమక్షంలో**

### జి. కిషన్ రెడ్డి

కేంద్ర బొగ్గు & గనుల శాఖ మంత్రి, భారత ప్రభుత్వం

**అజయ్ టమ్టా** — కేంద్ర సహాయ మంత్రి, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
**హర్ష్ మల్హోత్ర** — కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు రహదారి రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, భారత ప్రభుత్వం
**బండి సంజయ్ కుమార్** — హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, భారత ప్రభుత్వం
**కోమటిరెడ్డి వెంకటరెడ్డి** — రోడ్లు & భవనాల శాఖ మంత్రి, సినిమాటోగ్రఫీ, తెలంగాణ ప్రభుత్వం

**పార్లమెంట్ సభ్యులు**

గోడం నగేశ్ | ధర్మపురి అరవింద్ | సురేష్ కుమార్ షెట్కర్ | వంశీ కృష్ణ గడ్డం | చామల కిరణ్ కుమార్ రెడ్డి

కుందూరు రఘువీరారెడ్డి | ఎం. రఘునందన్ రావు | కొండా విశ్వేశ్వర్ రెడ్డి | అనిల్ కుమార్ యాదవ్ | కేశినేని శివనాథ్

CBC 37107/15/0003/2526

सड़कें ही नहीं, राष्ट्र का निर्माण भी

FOR LIVE STREAMING : www.facebook.com/nitingadkary | https://twitter.com/nitin_gadkari | www.youtube.com/c/NitinGadkariOfficial